## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.22-11-2024** శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 20-11-2024.

సెక్రటరీ,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/84- ది.30-10-2024 బుధవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/85- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ Roc.No.349/2015-J2, dt.31-12-2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంటు వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన 20-08-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతి పై చేపట్టబడిన అత్యావసరమైన 24 పనులు మరియు ఆడిట్ విభాగముచే పంపబడిన ఒక పని వెరసి మొత్తము 25 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-2025 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యావసరమైన 25 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E11-112431/2024)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.59, తేది.30-09-2024 నందు వాయిదా వేయడమైనది & స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.75, తేది.30-10-2024 నందు వాయిదా వేయడమైనది.)*

3/86- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని APCOS వర్కరుగా పనిచేయుచున్న శ్రీ దారా ప్రశాంత్, APCOS Id: 105283070 వారు ది.26-10-2024న చనుమోలు వెంకటరావు ఫ్లై-ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదానికి గురి అయినందున గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు 108 వాహనములో చికిత్స నిమిత్తము తరలించుచుండగా మార్గము మధ్యలోనే మరణించినారు.

శ్రీమతి దారా పండు, W/o. దారా ప్రశాంత్, తన భర్త ప్రమాదానికి గురై మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.5,00,000/-లు మంజూరు చేసి ఇప్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE) HR.I-Plg. & Policy, Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు సర్వీసులో ఉండగా ప్రమాదానికి గురై మరణించిన యెడల రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా వారి కుటుంబ సభ్యులకు చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను జనరల్ ఫండ్స్ నుండి మరణించిన దారా ప్రశాంత్ వారి భార్య శ్రీమతి దారా పండుకు చెల్లించుటకుగాను, గౌరవ స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-117398/2024 -- E. No.70892)

4/87- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 26వ శానిటరీ డివిజన్ నందు APCOS వర్కరుగా పనిచేయుచున్న శ్రీమతి రేఖ లక్ష్మి, APCOS Id: 105825544 వారు ది.17-10-2024న కాళేశ్వరరావు మార్కెట్ వద్ద పనిచేయుచుండగా ప్రమాదానికి గురి అయినందున, ఆంధ్ర హాస్పిటల్, గవర్నరుపేట కు చికిత్స నిమిత్తము తరలించగా, వైద్య సేవలను పొందుచూ, ది.18-10-2024న మరణించినారు.

శ్రీ రేఖ వెంకట రమణ, H/o. రేఖ లక్ష్మి, వారి భార్య ప్రమాదానికి గురై మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.5,00,000/-లు మంజూరు చేసి ఇప్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE) HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు సర్వీసులో ఉండగా ప్రమాదానికి గురై మరణించిన యెడల రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా వారి కుటుంబ సభ్యులకు చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను జనరల్ ఫండ్స్ నుండి మరణించిన రేఖ లక్ష్మి వారి భర్త శ్రీ రేఖ వెంకట రమణ కు చెల్లించుటకుగాను, గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-116544/2024 -- E.No.70887)

5/88- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో 64 శానిటరీ డివిజన్లు, 6 మలేరియా డివిజన్లు మరియు VAS సెక్షన్ నందు పారిశుధ్య విధుల నిర్వహణ కొరకు 3274 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లను, విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరురోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లైఓవర్సును 24 X 7 వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకుగాను 180 మంది శానిటేషను వర్కర్లను మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ పూల్స్, వి.యం.సి హాస్పిటల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ వారి బంగ్లాలలో వాచ్ మెన్ లు 24 మంది వర్కర్లను మొత్తము ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ (APCOS) ద్వారా నియమితులైన 3478 (3274 + 180 + 24) మంది వర్కర్లు విధులను నిర్వహించడం జరుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE) HR.I - Plg. & Policy, Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు సర్వీసులో ఉండగా ప్రమాదానికి గురై మరణించిన యెడల రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) మరియు సర్వీసులో ఉండగా సహజ మరణం పొందిన యెడల రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) – నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా వారి కుటుంబ సభ్యులకు చెల్లించవచ్చునని సదరు జి.ఓ. నందు తెలిపియున్నారు.

సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము మరణించిన APCOS వర్కర్ల వారి కుటుంబ సభ్యులు మరణ ధృవీకరణ పత్రము వగైరాలను సమర్పించుట ఆలస్యము అగుచున్నందున మరియు సదరు ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు ఎక్కువ సమయము పట్టుచున్నది.

అందు కారణముగా సదరు జాప్యమును నివారించు నిమిత్తము, ప్రధాన వైద్యాధికారి పేరున ఇంప్రెస్టుగా రూ.25,00,000/లు (ఇరవై ఐదు లక్షలు రూపాయలు) ఏర్పాటు చేసిన యెడల, మరణించిన APCOS వర్కర్ల వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు నష్ట పరిహారమును తక్షణమే చెల్లించవచ్చును.

కావున, ప్రభుత్వము వారి ఉత్తర్వులను అమలుపరచు నిమిత్తము, మానవతా దృక్పథముతో విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ప్రధాన వైద్యాధికారి పేరున ఇంప్రెస్టుగా రూ.25,00,000/లు (ఇరవై ఐదు లక్షలు రూపాయలు) మంజూరు చేసి, ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము సర్వీసులో ఉండగా ప్రమాదానికి గురై మరణించిన APCOS వర్కర్ల వారి కుటుంబ సభ్యులకు రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) మరియు సర్వీసులో ఉండగా సహజ మరణం పొందిన APCOS వర్కర్ల వారి కుటుంబ సభ్యులకు రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను చెల్లించబడుటకుగాను, గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-117826/2024 -- E.No.71643)

6/89- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 డివిజన్లలో వచ్చు వ్యర్ధములను CLAP ఆటోలు మరియు కాంపాక్టర్ వెహికల్స్ ద్వారా ట్రాన్సఫర్ స్టేషనుకు రవాణా చేయడం జరుగుతుంది. కాంపాక్టర్ బిన్స్ లలో వచ్చు వ్యర్ధాలను ఎప్పటికప్పుడు కాంపాక్టర్ వెహికల్స్ ద్వారా ట్రాన్సఫర్ స్టేషనుకు రవాణా చేయడం జరుగుతుంది. వీటిలో కొన్ని కాంపాక్టర్ బిన్స్ పూర్తిగా తుప్పుపట్టి పాడైపోయి రిపేర్ కు కూడా పనికిరాని స్థితిలో ఉన్నాయి. పాడైపోయిన కాంపాక్టర్ బిన్స్ వలన ఆయా ప్రదేశాలలో రోడ్లపై చెత్త పడి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది. కనుక అత్యవసరంగా క్రొత్త కాంపాక్టర్ బిన్స్ 250 No's ఏర్పాటు చేయవలసివస్తుంది.

కావున చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి రిక్వైర్మెంట్ అనుసరించి మొదట విడతగా 125 No's కాంపాక్టర్ బిన్స్ కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి కాంపాక్టర్ బిన్స్ తయారీ, సరఫరా చేయుటకు అంచనా విలువ అన్ని ప్రొవిజన్స్ తో కలిపి. | 48,03,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 125 నెంబర్ల కాంపాక్టర్ బిన్స్ తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.48.03 లక్షలకు గాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e- Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-118091/2024)

7/90- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 డివిజన్లలో ప్రతి ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుటకు మరియు రోడ్డు స్వీపింగ్ చేసిన పోగులను లోడర్ పాయింట్ల వద్దకు రవాణా చేయుటకు మూడు చక్రాల ట్రాలీలను ఉపయోగించడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం ప్రతి డివిజన్లో మూడు చక్రాల ట్రాలీల సంఖ్య తక్కువగా ఉన్నందున, పారిశుధ్య పనులకు అంతరాయము కలుగకుండా ఉండుటకు కొత్తవి ప్రొక్యూర్మెంట్ చేసుకోవాల్సిన అవసరము ఉంది. కావున 64 డివిజన్లలో మూడు చక్రాల ట్రాలీలు 546 No's అవసరమున్నది.

కావున చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి రిక్వైర్మెంట్ అనుసరించి మొదట విడతగా 225 No's మూడు చక్రాల ట్రాలీలు కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి మూడు చక్రాల ట్రాలీలు తయారీ, సరఫరా చేయుటకు అంచనా విలువ అన్ని ప్రొవిజన్స్ తో కలిపి. | 48,41,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 225 నెంబర్ల మూడు చక్రాల ట్రాలీలు తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.48.41 లక్షలకు గాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e- Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-118345/2024)

8/91- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 డివిజన్లలో ప్రతి రోజూ ఉదయం సమయములో రోడ్డు స్వీపింగ్ చేయగా వచ్చిన వ్యర్ధాలు, సైడు కాలువలు శుభ్రము చేయగా వచ్చిన వ్యర్ధాలు మరియు మధ్యాహ్న సమయములో గ్యాంగ్ వర్క్ చేయగా వచ్చిన డ్రైన్ సిల్ట్ మరియు ఇతర వ్యర్ధాలను లోడర్ పాయింట్ వద్దకు రవాణా చేయుటకు రెండు చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) ను ఉపయోగించడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం ప్రతి డివిజన్లో రెండు

చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) సంఖ్య తక్కువగా ఉన్నందున, పారిశుధ్య పనులకు అంతరాయము కలుగకుండా ఉండుటకు కొత్తవి ప్రొక్యూర్మెంట్ చేసుకోవాల్సిన అవసరము ఉంది. కావున 64 డివిజన్లలో కొన్ని డివిజన్లకు రెండు చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) 278 No's అవసరమున్నది.

కావున చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి రిక్వైర్మెంట్ అనుసరించి 278 No's రెండు చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి రెండు చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) తయారీ, సరఫరా చేయుటకు అంచనా విలువ అన్ని ప్రొవిజన్స్ తో కలిపి. | 26,30,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 278 నెంబర్ల రెండు చక్రాల తోపుడు బండ్లు (వీల్ బారోస్) తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.26.30 లక్షలకు గాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e-Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-118343/2024)

9/92- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం రోడ్లపై ఫాస్ట్ ఫుడ్ ప్యాకేజింగ్, సిగరెట్ పీకలు, ఉపయోగించిన గుట్కా సాచెట్‌లు, ఉపయోగించిన పానీయాల సీసాలు, చూయింగ్ గమ్ రేపర్లు, బ్రోకెన్ గ్లాస్, ఫుడ్ స్క్రాప్‌లు లేదా ఆకుపచ్చ వ్యర్థాలతో సహా చాలా తరచుగా చెత్తగా ఉన్న వస్తువులను పూర్తిగా తొలగించడానికి ఇప్పటికే ఉన్న రోడ్లపై చాలా సమస్యాత్మకంగా మారుతుందని, ఈ చెత్తాచెదారం డ్రెయిన్ ఎంట్రీ పాయింట్ల వద్ద అడ్డుపడటం వలన నీరు నిలిచిపోతుంది. అంతేకాకుండా, పైన పేర్కొన్న చెత్త కాలువలలోకి ప్రవేశించిన తర్వాత, అది నదులు/సముద్రాలు/సముద్రాలకు వెళ్లి సముద్ర జీవులపై మరియు పర్యావరణం మరియు జంతువుల ఆరోగ్యానికి హాని కలిగించే సంబంధిత పర్యావరణ వ్యవస్థపై భారీ ప్రభావం చూపుతుంది. ఈ ప్లాస్టిక్‌లు కుళ్ళిపోవడానికి వందల వేల సంవత్సరాలు పట్టవచ్చు.

ప్రస్తుతం VMCలో పైన పేర్కొన్న ప్రయోజనం కోసం చెత్త రహిత జోన్‌లలో పని చేయడానికి వినియోగిస్తున్న జటాయు వాహనాలు పెద్ద మరమ్మతుల (ఇంజిన్ బోర్) కారణంగా బ్రేక్‌డౌన్‌లో ఉన్నాయి మరియు పేర్కొన్న వాహనాలను రిపేర్ చేయడానికి చాలా సమయం పడుతున్నది.

పైన పేర్కొన్న సమస్యకు ప్రధాన పరిష్కారం కొరకు M/s. కాస్మిక్ హీలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ వారు ఎగ్జిక్యూటివ్ అథారిటీని సంప్రదించి, వారి ప్రతిపాదనను అద్దె ప్రాతిపదికన VMCకి సమర్పించియున్నారు. తదనుగుణంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ ప్రస్తుత అవసరాల ఆధారంగా అంచనాను సిద్ధం చేయాలని ఆదేశించినారు.

పై ఆదేశాల మేరకు పైలట్ ప్రాతిపదికన పైన పేర్కొన్న గోబ్లర్ వాహనాలను 1 సంవత్సరం పాటు ఆపరేషన్ మరియు నిర్వహణ కోసం అగు ఖర్చు అంచనా రూ.28.80 లక్షలు M/s. కాస్మిక్ హీలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పించిన ప్రతిపాదన ఆధారంగా తయారుచేయడమైనది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రోడ్లపై ఫాస్ట్ ఫుడ్ ప్యాకేజింగ్, సిగరెట్ పీకలు, ఉపయోగించిన గుట్కా సాచెట్‌లు, ఉపయోగించిన పానీయాల సీసాలు, చూయింగ్ గమ్ రేపర్లు, బ్రోకెన్ గ్లాస్, ఫుడ్ స్క్రాప్‌లు లేదా ఆకుపచ్చ వ్యర్థాలతో సహా చాలా తరచుగా చెత్తగా ఉన్న వస్తువులను పూర్తిగా తొలగించడానికి 2 నెం. గోబ్లర్ వాహనాలను 1 సంవత్సరం పాటు ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా మొత్తము రూ.28.80 లక్షలు కి పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు 'e' ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(ఆర్.సి.వి1-117958/2024)

10/93- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగమునకు సంబంధించి, దండమూడి రాజగోపాల రావు ఇండోర్ స్టేడియము (4 కోర్టులు) నందు ప్రస్తుతము విద్యార్థులకు కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు శిక్షణ ఇవ్వడము జరుగుచున్నది. తేది.28-08-2024 నాటి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశము నందు తీర్మానపు సంఖ్య CR No.MC/2024-2025/129 ద్వారా స్టేడియముల యందు నగరపాలక సంస్థ వారి ద్వారా మాత్రమే శిక్షణ ఇవ్వవలసినదిగా తీర్మానించుట జరిగియున్నది. ప్రస్తుతము స్టేడియము యందు బ్యాడ్మింటన్ శిక్షణ ఇచ్చు నిమిత్తము విజయవాడ నగర పాలక సంస్థ యందు బ్యాడ్మింటన్ నందు ఎటువంటి శిక్షణ కలిగిన సిబ్బంది (బ్యాడ్మింటన్ కోచ్ లు) లేకపోవుట చే విద్యార్థులకు బ్యాడ్మింటన్ శిక్షణ ఇచ్చు నిమిత్తము నూతన బ్యాడ్మింటన్ కోచ్ లను నియామకము చేయవలసి యున్నది. కావున విజయవాడ నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియముల యందు శిక్షణ ఇచ్చుటకుగా గాను నెలకు రూ.20,000/- గౌరవ వేతనము పై నలుగురు (4) బ్యాడ్మింటన్ కోచ్ లను నియమించుటకు గాను ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.స్పోర్ట్స్/131379/2024)

11/94- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సులో మొదటి అంతస్థు నందు నూతనముగా నిర్మించబడిన షాపులలో మిగిలిన 21 షాపులకు టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.17-10-2024న టెండరు నోటీసును జారీ చేసి, ది.18-10-2024న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము టెండరు కమిటీ వారి సమక్షములో ది.25-10-2024న నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షన్ నందు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సు, మొదటి అంతస్థు నందలి ఒక సింగిల్ షాపుకు మరియు 6 డబుల్ షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొన్న టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది.

| వ. నెం. | షాపు నెం., టైపు & విస్తీర్ణము చ.అ.లలో | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | FF90 S2 Type 212 Sft. | Dubbula Manikanta Kumar, S/o D.Prasada Rao | 5,20,765/- | 5,25,765/- | 5,26,765/- | 1,44,930/- | 20,617/- | Single Bidder |
| 2 | FF78+103 S1+S2 Type 356 Sft | Shankara Ram, S/o Padma Ram | 8,74,492/- | 8,79,492/- | 8,81,000/- | 2,18,623/- | 34,621/- | Single Bidder |
| 3 | FF89+92 S1+S2 Type 356 Sft | Vatti Vijaya, W/o V.Venkateswara Reddy | 8,74,492/- | 8,80,499/- | 8,78,492/- | 2,18,623/- | 34,621/- | Single Bidder |
| 4 | FF88+93 S1+S2 Type 356 Sft | Koppula Suma Bharathi, W/o V.Sailokesh Reddy | 8,74,492/- | 8,94,599/- | 8,80,000/- | 2,18,623/- | 34,621/- | Single Bidder |

పై పట్టికలో వివరించబడిన గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేయబడిన వివరములను Column No.5 & 6లలో పేర్కొనబడినది.

పైన తెలియజేయబడిన Column No.2లో చూపబడిన షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు (Column No.3లో చూపబడిన) మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు

టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు చెల్లించే విధముగా, తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-135579/2016 – E.No.22237)

12/95- శ్రీ డి.ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ గా విజయవాడ నగర పాలక సంస్థలో ఉద్యానవనశాఖ నందు పని చేయుచున్నానని తాను ది.31-12-2024వ తేదిన స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది.31-12-2024 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్ ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్-44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరములలోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారుడైన శ్రీ డి.ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ ది:03.10.1991 వ తేదీన రికార్డు అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా, జూనియర్ అసిస్టెంట్, పిదప సీనియర్ అసిస్టెంట్ గా ది.30.08.2014 న పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 33 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.13.09.1966 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:30-09-2028 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 33 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:06-11-2024న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:16-11-2024న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ డి.ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ గారు ధృవీకరించియున్నారు. వారి నియామక అధికారము స్టాండింగ్ కమిటీ వారిదైయున్నందున సదరు శ్రీ డి.ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ వారిని ది:31-12-2024 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(C1-117490/2024 -- ENo.72958)

13/96- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2024 నుండి ది.31-10-2024వ తేదీ వరకు ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**<u>ది.22-11-2024వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు</u>**
**<u>స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్</u>**
**<u>మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

14/97 - విజయవాడ నగర పరిధిలో మూడు ప్రధాన కాలవలు మరియు కృష్ణా నది జలాలు కలుషితం కాకుండా నగరపాలక సంస్థ అనేక చర్యలు చేపట్టుట జరుగుచున్నది. ఈ జలాలలో ఘన వ్యర్థాలు అనగా ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ సంచులు మరియు ఇతర ఘన వ్యర్థాలు కలవకుండా నగరములోని ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్లలో M.S స్క్రీన్లు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. సదరు M.S స్క్రీన్లు ఏర్పాటు చేయు కార్యక్రమం స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా, నది జలాల కాలుష్య నియంత్రణ లో భాగంగా జరుగుచున్నది. ఈ క్రమములో, ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు కృష్ణవేణి హోల్ సేల్ క్లాత్ మార్కెట్ వద్ద ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్ లో స్క్రీన్లు ఏర్పాటు చేయుటకు అవసరమగు ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల ప్రకారం, స్క్రీన్లు ఏర్పాటు చేయవలసిన ప్రదేశమును పరిశీలించి, ప్రస్తుతం ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్ కొలతలను సరిచూసి **ఒక MULTI RAKE MOTORISED STAINLESS STEEL MECHANICAL COARSE SCREENS** ఏర్పాటు చేయుటకు అవసరమగు కొటేషన్ ను మెస్సర్స్ EUROTECK Environmental (P) Limited, Hyderabad వారి ద్వారా స్వీకరించి ఈ క్రింది స్పెసిఫికేషన్ తో అంచనా తయారు చేయడమైనది.

I. మోడల్ – EURO-CP-2120
II. స్క్రీన్లు – EUROTECK/EKOTON
III. 2050mm x 2000mm సైజు తో స్టేయిన్ లెస్ స్టీల్ ఛానెల్స్ వినియోగించి ఆల్రౌండ్ ఫ్రేమ్
IV. స్క్రీన్ వెడల్పు రబ్బర్ సీలింగ్ తో కలుపుకొని - 2050mm స్టేయిన్ లెస్ స్టీల్ బార్స్ తో
V. చానెల్ వెడల్పు - 1650mm
VI. చానెల్ లోతు - 1542mm
VII. వాటర్ ఫ్లో లోతు - 1000mm
VIII. ఫ్రీ బోర్డు - 500mm
IX. స్క్రీన్ పార్ట్లు - SS304
X. కంట్రోల్ సిస్టమ్ విత్ ఎలక్ట్రానిక్ ప్రొటెక్షన్
XI. గేర్డ్ మోటార్

పై తెలిపిన స్పెసిఫికేషన్ తో విజయవాడ నగరం I-టౌన్ ప్రాంతము లోని కృష్ణవేణి హోల్ సేల్ క్లాత్ మార్కెట్ వద్ధ గల ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్ లో **ఒక మల్టీ రేక్ మోటారైజ్డ్ స్టేయిన్ లెస్ స్టీల్ మెకానికల్ కోర్స్ స్క్రీన్లు** ఏర్పాటు చేయుటకు మెస్సర్స్ EUROTECK Environmental (P) Limited, Hyderabad వారి కొటేషన్ ఆధారముగా అంచనాలు తయారు చేయగా **రూ.28,44,000/-** గా వచ్చినది.

కావున, **రూ.28,44,000/-** తో విజయవాడ నగరం I-టౌన్ ప్రాంతము లోని కృష్ణవేణి హోల్ సేల్ క్లాత్ మార్కెట్ వద్ధ గల ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్ లో **ఒక మల్టీ రేక్ మోటారైజ్డ్ స్టేయిన్ లెస్ స్టీల్ మెకానికల్ కోర్స్ స్క్రీన్లు** ఏర్పాటు చేయుటకు తయారు చేసిన అంచనాల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E3 -119267 / 2024)

15/98- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్కులర్ Roc. No.349 / 2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O. Note Rc.E.O.A.No.22/2018, Dt.13.08.2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు రూ.5,00,000/-ల లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 151 అత్యవసర పనుల వివరములను తయారు చేసి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

సదరు స్థాయి సంఘము వారి తీర్మానము నెం.SC/2024-2025/76, Dt.30-10-2024 నందు "151 నామినేషన్ వర్కులలోని (సీరియల్ నెం.44) వర్క్ నెం.44 కు బిల్లు చెల్లింపు నిలుపుదల చేయుచు మిగిలిన వర్కులను ఆమోదించుచూ, సదరు నిలుపుదల చేసిన వర్క్ తాలూకు పూర్తి వివరములను తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది".

సదరు తీర్మానము ప్రకారము నిలుపుదల చేసిన వర్కునకు సంబంధించిన పూర్తి వివరములను ఈ ప్రియాంబులుతో జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.EE3 - 101422/2024)

16/99 - విజయవాడ నగరపాలక సంస్థ డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్, 10 యం.జి.డి ప్లాంట్, రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్స్, మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 72 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s ఎక్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించుట జరుగుచున్నది.

బుడమేరు & కృష్ణా నదికి ఇటీవల వరదలు, బుడమేరు వాగు తీవ్ర వర్షాల కారణంగా వరద ప్రభావిత రిజర్వాయర్‌ల వద్ద ఫ్లో మీటర్లు, IOT పరికరాల, రీప్లేస్‌మెంట్, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్ & కమీషన్ ఆన్‌లైన్ పర్యవేక్షించడం కోసం రిజర్వాయర్లు సాధారణ స్థితికి ఉంచటం కొరకు బుడమేరు & కృష్ణా నదికి ఇటీవల వరదలు, విజయవాడ నగరం తీవ్ర దుర్భలత్వాన్ని నమోదు చేసింది. సాధారణంగా నగరం గుండా ప్రవహించే బుడమేరు వాగు తీవ్ర వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహించింది, ఇప్పటికే ఉధృతం ఉన్న కృష్ణా నది కారణంగా సర్కిల్-1,2,3 ప్రాంతాలలో రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్ ఉడా కాలనీ, శాంతి నగర్, రిజర్వాయర్లకు జక్కంపూడి కాలనీ, ప్రియదర్శిని కాలనీ, రామలింగేశ్వర నగర్ మరియు వాంబే కాలనీ (డైరెక్ట్ సప్లై) నందు తీవ్ర నష్టం వాటిల్లినది. ప్రస్తుతం ఉన్న 7 రిజర్వాయర్లు మరియు వాంబే కాలనీ (డైరెక్ట్ సప్లై) వరద ప్రభావితమయ్యాయి. సదరు ఈ సర్కిల్-1,2,3 ప్రాంతాలలో IOT, IED, ఫ్లో మీటర్లు, ఛార్జర్లు, బ్యాటరీలకు పెద్ద నష్టం వాటిల్లింది. సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 రిజర్వాయర్లకు సంబంధించిన మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీరు వృధాను నివారించుటకు పరికరాలను మార్చుట అవసరమగుచున్నది.

సదరు వరద ప్రభావిత రిజర్వాయర్ల వద్ద ఫ్లో మీటర్లు IOT పరికరాల రీప్లేస్‌మెంట్, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్ & కమీషన్ ఆన్‌లైన్ పర్యవేక్షించడం కోసం రిజర్వాయర్లు సాధారణ స్థితికి ఉంచటం నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,95,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2024 - 2025 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులును స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు వుంచడమైంది.
(ఆర్.సి.ఇ6-119113 /2024)

17/100- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి / వితంతువు / సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.జి.ఓ. యం.యస్. నెం.198, M.A&UD Department of Andhra Pradesh, Dt.24-11-2020 ప్రకారము ఆస్తి పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం. జి.ఓ. యం.యస్. నెం.198, M.A&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తి పన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ దిగువున తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములనందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

**EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2023**

| Sl.No | File No | Name (Sarvasri) | Assessment No | Ward No | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A9-108780/2023 | Sri Vajrapu Srinivasa Rao | 1073046734 | 43 | 981/- |
| 2 | A9-106658/2023 | Sri Samudrala Subramanyam | 1073104639 | 19 | 1689/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలు లో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తి పన్ను 01-04-2023 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(RC.AC2/ A9-116595/2023)

18/101- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.198, M.A & UD, తేది.24-11-2020 ప్రకారము ఆస్తి పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.G.O.Ms.No.198, M.A&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తి పన్నును చెల్లించుటలో మాజీ సైనికోద్యోగులు, వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-
(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వాహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ దిగువున తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు వారి భవనములనందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

**EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2024**

| Sl.No | File No | Name (Sarvasri) | Assessment No | Ward No | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A8-105479/2023 | Sri Golla Peraiah Indian Air Force Ex-Servicemen ID No.62547T, Rank: Sergeant. | 1073248345 | 46 | 2,091/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలు లో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి / వితంతువు / సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తి పన్ను 01-04-2024 నుండి మినహాయింపు ఇచ్చుటకుగాను గౌరవ **స్థాయి సంఘము** వారి ఆమోదమును కోరడమైనది.
(RC.AC2/ A8-105479/2023)

19/102- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 35వ డివిజన్ నందు CK రెడ్డి రోడ్డు నందు క్రాస్ కల్వర్టు ఇటీవల పడిన వర్షాలు కారణంగా కల్వర్టు గోడలు పగలడం వలన నీరు చేరి రోడ్డు క్రుంగిపోయినది. కావున ఉన్నతాధికారులు పరిశీలించి అంచనాలు తయారు చేయమని ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.23.55 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.23.55 లక్షలు రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount in Lakhs. |
|---|---|---|
| 1 | 35వ డివిజన్ నందు CK రెడ్డి రోడ్డు నందు క్రాస్ కల్వర్టు నిర్మించుట గురించి.<br>కల్వర్టు పొడవు – 30.00 మీ. | 23.55 |
| | **మొత్తము =** | **23.55** |

అంచనా విలువ రూ.23.55 లక్షల రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-112881/2024)

20/103- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ నందు గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) గారి ఆదేశాల మేరకు 41వ డివిజన్ నందు గల దర్గా ప్లాట్స్ నందు వాసవి కళ్యాణ మండపం రోడ్డు నుండి వెంకటేశ్వర ఫౌండరీ రోడ్డు నకు గల 60 అడుగుల రోడ్డునకు BT రోడ్డు నిర్మించవలసినదిగా కోరియున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంచనాలు తయారు చేయగా రూ.49,50,000/- వచ్చియున్నది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR-2024-2025 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.49,50,000/- వచ్చియున్నది.

| Sl. No. | Name of the Work | Estimate Amount in Lakhs. |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ నందు గల దర్గా ప్లాట్స్ నందు వాసవి కళ్యాణ మండపం రోడ్డు నుండి వెంకటేశ్వర ఫౌండరీ రోడ్డునకు గల 60 అడుగుల రోడ్డునకు BT రోడ్డు నిర్మించుటకు.<br>రోడ్డు పొడవు – 250.0 మీ. | 49.50 |
| | **మొత్తము =** | **49.50** |

అంచనా విలువ రూ.49,50,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.119110/2024)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 22-11-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.22-11-2024 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.22-11-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 84 | ధృవీకరించడమైనది. |
| 2 / 85 | ఆమోదించడమైనది. |
| 3 / 86 | ఆమోదించడమైనది. |
| 4 / 87 | ఆమోదించడమైనది. |
| 5 / 88 | మరణ ధృవీకరణ సర్టిఫికెట్, కుటుంబ సభ్యుల ధృవీకరణ సర్టిఫికెట్ మరియు వివాదాస్పదము లేని విధముగా అవసరమగు సర్టిఫికేట్లు సమర్పించిన తదుపరి చెల్లింపు చేయుటకు తీర్మానించడమైనది. |
| 6 / 89 | ఆమోదించడమైనది. |
| 7 / 90 | ఆమోదించడమైనది. |
| 8 / 91 | ఆమోదించడమైనది. |
| 9 / 92 | ఆమోదించడమైనది. |
| 10 / 93 | ఇద్దరు (2) బ్యాడ్మింటన్ కోచ్ లను నియమించుటకు మాత్రమే తీర్మానించడమైనది. |
| 11 / 94 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 12 / 95 | ఆమోదించడమైనది. |
| 13 / 96 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు:** |
| 14 / 97 | ఆమోదించడమైనది. |
| 15 / 98 | ఆమోదించడమైనది. |
| 16 / 99 | ఆమోదించడమైనది. |
| 17 / 100 | ఆమోదించడమైనది. |
| 18 / 101 | ఆమోదించడమైనది. |
| 19 / 102 | ఆమోదించడమైనది. |
| 20 / 103 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 13/96 వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-10-2024 నుండి 31-10-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-10-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 2,80,47,750 | 14,18,69,233 | 16,99,16,983 | 16,21,06,199 | 78,10,784 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 12,45,99,912 | 6,06,38,845 | 18,52,38,757 | 11,86,61,750 | 6,65,77,007 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 73,45,107 | 39,33,154 | 1,12,78,261 | 39,62,675 | 73,15,586 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 68,50,084 | 0 | 68,50,084 | 0 | 68,50,084 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 183,11,49,097 | 0 | 183,11,49,097 | 0 | 183,11,49,097 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 1,18,60,591 | 0 | 1,18,60,591 | 0 | 1,18,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 66,80,312 | 0 | 66,80,312 | 50,73,661 | 16,06,651 |
| 9 | బుడమేరు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ | 20038579 | | 2,00,38,579 | 1,88,27,360 | 12,11,219 |
| 10 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-10-2024 నుండి 31-10-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1-10-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 11 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 5,43,355 | 0 | 5,43,355 | 5,40,000 | 3,355 |
| 12 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 13 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 14 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 16 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 17 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 18 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 19 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 20 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 21 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 22 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 23 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | | 50,60,788 | 0 | 50,60,788 |
| 24 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 25 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 5,16,975 | | 5,16,975 | | 5,16,975 |

| 1-10-2024 నుండి 31-10-2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 12,39,96,765 |
| 2 | ఇతర పన్నులు | 3,48,19,158 |
| 3 | వృత్తి పన్ను | 2,03,35,843 |
| 4 | ఇతరములు | 2,33,56,312 |
| | **మొత్తం** | **20,25,08,078** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 10,01,47,885 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 45,65,425 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 3,63,200 |
| 4 | జీత భత్యములు | 48,56,946 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 23,79,282 |
| 6 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 4,40,159 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 47,24,332 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 7,89,600 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 5,00,850 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,15,284 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 35,33,925 |
| 12 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 53,838 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 19,15,200 |
| 14 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,000 |
| 15 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 66,054 |
| 16 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 33,000 |
| 17 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,22,164 |
| 18 | లీగల్ సెల్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,44,250 |
| 19 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,79,301 |
| 20 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సీ" బిల్లులు | 5,19,940 |
| 21 | కన్సల్టెంట్లకు చెల్లింపులు | 18,33,410 |
| 22 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 3,05,267 |
| 23 | టెలిఫోన్ బిల్లులు | 2,91,717 |
| 24 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,79,20,008 |
| 25 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 6,00,000 |
| 26 | క్వాలిటి కంట్రోల్ చెల్లింపులు (వాప్కాస్) | 20,27,905 |
| 27 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,28,060 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 28,01,501 |
| 29 | ప్రావిడెంట్ ఫండ్ కు చెల్లింపులు | 50,00,000 |
| 30 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 31 | సి పి ఎస్ చెల్లింపులు | 65,996 |
| 32 | కేరళ సి.యం.రిలీఫ్ ఫండ్ | 72,000 |
| 33 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 48,50,000 |
| | **మొత్తము** | **16,21,06,199** |

(4)

**విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.84480010201020010001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 1-10-2024 నుండి 31-10-2024 వరకు పంపబడిన బిల్లుల వివరములు**

| వ. నెం. | వివరములు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 10,14,40,782 |
| 2 | ఇ ఇ ఎస్ ఎల్ వారికి చెల్లింపులు | 1,63,30,433 |
| 3 | ఇ ఆర్ పి వారికి చెల్లింపులు | 8,90,535 |
| | **మొత్తము** | **11,86,61,750** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

20/11/24
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

20/11/24 20/11/2024